NAVA CHAITANYA STUDY MATERIAL - 1 - PERSPECTIVES IN EDUCATION

# Nava CHAITANYA

## STUDY MATERIAL

# PERSPECTIVES IN EDUCATION

Useful for
DSC School Assistant
S.G.T
T.E.T

By
Chaitanya Kumar.S
Rama Krishna Nagar,
Chintalapudi, West Godavari District
Ph: 9441687174

And

Sri Sai R.K. Study Circle Team
Gantavari street, Chintalapudi
DSC., TET., DIET
APRJC, POLYTECHNIC
COACHING CENTRE

# CHAPTER - 1
# HISTORY OF EDUCATION
## <u>విద్య చరిత్ర</u>

**<u>ప్రాచీన కాలంలో విద్య</u>**

- ప్రాచీన భారత దేశంలో విద్య, తాత్విక, జ్ఞాన మీమాంసలు పునాదులుగా రూపొందింది.
- మునులు, ఋషులు తపస్సంపన్నులు భౌతిక ప్రపంచాన్ని కాక ఆధ్యాత్మిక ప్రపంచాన్ని అధ్యయనం చేశారు
- విద్యా బోధన ఆశ్రమాలలో జరిగేది
- శిష్యులు బ్రహ్మచర్యం పాటిస్తూ, గురు శుశ్రూష చేస్తూ పన్నెండేళ్ళకాలం విద్యాభ్యాసం చేసేవారు.
- ఆనాటి అధ్యయన అంశాలు-వేదాలు, వేదాంగాలైన ఉపనిషత్తులు, శాస్త్రాలు, పురాణాలు

**<u>వేదకాలంలో విద్య</u>**

- వేదకాలపు విద్యా లక్ష్యాలు
  - దైవభక్తి, సత్ప్రవర్తన తో మోక్షసాధన
  - సాంస్కృతిక ప్రతినిధిగా ఉండడం
  - బ్రహ్మ చర్యం పాటించడం, సంపూర్ణ మూర్తిమత్వం రూపొందించుకోవడం
- ఈ కాలంలో విద్య ఉన్నత వర్గాలవారికే పరిమితమైనది
- బ్రాహ్మణ వర్గాల పిల్లలు వేదాలు, ఉపనిషత్తులు, శాస్త్రాలు అధ్యయనం చేసేవారు.
- క్షత్రియులు రాజోచిత విద్యలను అధ్యయనం చేసేవారు
- వైశ్యులు ఆర్థిక వాణిజ్య వ్యవహారాలను అభ్యసించేవారు
- <u>బోధనా అంశాలు</u>గా వేదాలు, వేదాంగాలు, తత్వశాస్త్రం, వ్యాకరణం, భాష, తర్కం, క్షత్రియ యుద్ధ విద్యలు, యుద్ధ తంత్రం మొదలైనవి
- బోధనా విధానం-గురువు మౌఖికంగా చెప్పడం, శిష్యులు కంఠతా పట్టడం, స్పష్టోచ్ఛారణకు ప్రాధాన్యత లభించేది.

**<u>ఉత్తర వేదకాలపు విద్యా విధానం</u>**

- ఆర్యులు శ్రమ విభజన ఆధారంగా వర్ణాల విభజన జరిపి ఒక్కో వర్గం వారు ఒక్కో వృత్తిని స్వీకరించాలని నిర్ణయించారు
- ఈ కాలంలో తండ్రినుంచి కుమారుడికి నేరుగా ప్రయోగరూపంలో విద్య లభించేది.
- ఆయుర్వేదం, పశువైద్యం సైనిక యుద్ధ విద్యలు, లలిత కళలు, చేతిపనులను పిల్లలకు బోధించేవారు.
- ఈ కాలంలో తాళపత్రాలు, భోజ పత్రాలపై లిపి రూపంలో శ్లోకాలను రాయడం ప్రారంభం అయినది.

**<u>బౌద్ధుల కాలంనాటి విద్యా విధానం</u>**

- మోక్షసాధనే ప్రధాన ధ్యేయంగా ఆవిర్భవించింది బౌద్ధమతం
- ఈ కాలంలో ప్రాథమిక విద్యా భ్యాసంలో భాగంగా 8 సం. వయస్సు గల విద్యార్థులు విద్యాసంస్థలలో చేరడానికి అర్హులు
- విద్యార్థి దశను పబ్బజ అని వ్యవహరించేవారు.
- విద్యార్థులు విహారాలలో, మఠాలలో విద్యను అభ్యసించేవారు.
- 20 సం. వయస్సు వచ్చేనాటికి విద్యార్థులకు 'ఉపసంపద' అనే ఉత్సవం జరిపించి వారిని సంఘపరివారంలో సభ్యులుగా చేర్చుకునేవారు.
- <u>బోధనా అంశాలు</u>-నూలు తీయడం, వడకడం, బట్టలు కుట్టడం, చిత్రలేఖనం, ఆయుర్వేదం, శిల్పకళ మొదలైనవి ఉండేవి.
- ఎలిమెంటరీ విద్యలో చదవడం, రాయడం, లెక్కలు చేయడం కూడా నేర్పేవారు
- <u>బోధనా భాష</u>-విద్యా బోధన పాళీ, ప్రాకృత భాషల్లో జరిగేది
- <u>బోధనా పద్ధతి</u> కంఠస్థం చేసే పద్ధతితో పాటు ఉపన్యాస పద్ధతికి కూడా చోటు ఉండేది
- స్త్రీ విద్యకు ప్రాధాన్యం లభించేది.

**<u>ఇస్లామిక్ విద్య లేదా మహ్మదీయులకాలం నాటి విద్య</u>**

- 8వ శతాబ్ది ప్రారంభం నాటికి మనదేశంపై ముస్లీంల దండయాత్రలు ప్రారంభమైనాయి.
- ఇస్లాం మత గ్రంథమైన ఖురాన్ లోని సురా-హి-ఇక్రా అనుసరించి విద్య అనేది అల్లా ప్రసాదించిన సప్తగుణాలలో ఒకటి.
- 1192 లో మహ్మద్ ఘోరి 'మక్తబ్' అనే ఎలిమెంటరీ పాఠశాలను ఏర్పాటు చేశారు.
  - మక్తబ్‌లలో ప్రవేశానికి నాలుగు సంవత్సరాల నాలుగు నెలలు నిండిన బాలురు అర్హులు.
  - మక్తబ్‌లలో చదవడం, రాయడం, లెక్కలు, తోపాటు ఖురాన్ అధ్యయనాంశంగా ఉండేది.
  - మక్తబ్‌లలో కేవలం బాలురకు మాత్రమే ప్రవేశం ఉండేది.
- ఈ కాలంలో ఉన్నత విద్యాసంస్థలను మదరసా అని పిలిచేవారు.
  - మదరసాలలో అరబిక్, పర్షియన్, భాషలను ప్రధానంగా భోదించేవారు.
  - మత విద్య, మత వ్యాప్తి, ఇస్లాం అంగీకరించిన సామాజిక విలువలు బోధనా అంశాలలో భాగమైనాయి.
- హైందవ సంప్రదాయంలోని అక్షరాభ్యాసం మాదిరిగా ముస్లీంలు బిస్మిల్లా అనే కార్యక్రమాన్ని నిర్వహించేవారు.
- బీజాపూర్, గోల్కొండ, మాల్వా, ఖండేష్, జాన్‌పూర్, ఆగ్రా, బీదర్, ముల్తాన్, లక్నో, ఢిల్లీ, మొదలైనవి ప్రఖ్యాత ఇస్లామిక్ విదా కేంద్రాలుగా ప్రసిద్ధిగాంచాయి

**ప్రాచీనకాలంలో ప్రఖ్యాత విద్యాసంస్థలు**

- వేదకాలం నుంచి బౌద్ధకాలం వరకూ గురుకులాలు, సంఘాలు, పరిషత్తులు, చరణాలు బౌద్ధారామాలు విద్యాసంస్థలుగా గుర్తింపుపొందినవి
- ఆయుర్వేదం, ధనుర్వేదం, న్యాయవిద్యలకు కేంద్రంగా తక్షశిల గుర్తింపు పొందినది
- తత్వశాస్త్రానికి, సంగీత శాస్త్రానికి ఉజ్జయిని, కాశీ ప్రఖ్యాతి పొందాయి
- హైందవ పద్ధతి విద్యాభ్యాసానికి అగ్రహారాలు కేంద్రాలు.
- ' TOL ' అనే పేరుతో బెంగాలులో విద్యా సంస్థలు ప్రారంభమైనాయి
- ఎన్నాయరమ్, ధర్, మలకాపురమ్, తిరుముక్కడాల, మొదలైన స్థలాలు ప్రముఖ ప్రాచీన విద్యాకేంద్రాలు
- నలంద, వల్లభ, విక్రమశిల, ఓదంతపురి, నాడియ, మిథిల మొదలైనవి ప్రసిద్ధ విద్యాకేంద్రాలుగా పేర్గాంచాయి

**మధ్య యుగంలో విద్య**

- ఇస్లాం విద్యా సంస్థల అభివృద్ధి భారతీయ సంప్రదాయ విద్యా విధానాన్ని నిర్వీరం చేసింది.
- అయినప్పటికి హిందూ సమాజం తన సంస్కృతీ సంప్రదాయాలను పరిరక్షించుకుంటూ గ్రామీణ ప్రాంతాలలో విద్యా సంస్థలను ఏర్పాటుచేసుకుంటూ ముందుకుసాగింది.
- జాతీయతా భావాల వ్యాప్తికై భారతీయ సంప్రదాయ విద్యావిధానం హిందీ సంస్కృతం వంటి భాషలకు ప్రముఖ స్థానం కల్పించింది.

**యురోపియన్‌ల విద్యా సేవ**

- మధ్యయుగం నాటికి ఒక వైపు ఇస్లామిక్ విద్యావిధానం విస్తరిస్తూ ఉంటే, మరొవైపు భారతీయవిద్యా విధానం అమలులో ఉండేది.
- ఈ కాలంలోనే వాస్కోడిగామా అనే నావికుడు మనదేశంలోకి అడుగుపెట్టిననాటినుంచి పోర్చుగీసువారు, డచ్చివారు, ఫ్రెంచివారు, ఆంగ్లేయులు మనదేశంలోకి రావడం ప్రారంభం అయినది
- దీనితో భారతీయ విద్యా విధానంలో ప్రముఖమైన మార్పులు వచ్చాయి.
- ఆంగ్లేయులు మనదేశంలో వారి రాజ్యాన్ని స్థాపించడంలో సఫలమవడమే కాక నూతన విద్యా విదానాలను మనదేశంలో అమలుచేయనారంభించారు.
- ఆంగ్లేయుల విద్యా విదాన ప్రధాన గమ్యం క్రైస్తవ మతాన్ని మనదేశంలో వ్యాప్తిచేయడమే
- 1813 లో బ్రిటీషు పార్లమెంటు భారతదేశంలో విద్యా వ్యాప్తిని తమ బాధ్యతగా గుర్తించి ఈ విధానాన్ని ఈస్టిండియా కంపనీ అనుసరిచాలని ఆదేశించింది.

థామస్ మన్రో పరిశీలనలు

- 1882 లో థామస్ మన్రో మద్రాసు గవర్నర్‌గా ఉన్నారు
  - మన్రో దేశంలో బాలికలు పాఠశాలలకు వెళ్లడం లేదని గుర్తించారు.

- స్వదేశి విద్యా విధానంలో బాలబాలికలు ఉదయం 6.00 గ.ంకే పాఠశాలలకు వెళ్లి మొదట 'సరస్వతి' అని రాసి ఆ తర్వాత విద్యా అంశాలను వల్లెవేసేవారు
- పాఠశాలలకు ఆలస్యంగా వచ్చిన వారికి వ్యాయామశిక్ష వేసేవారు
- పాఠశాలల్లో మానిటరింగ్ పద్ధతి అమలులో ఉండేది
- తఖ్తా అనే కట్టె పలుకలు వాడేవారు.

- ముంబాయి గవర్నర్ ఎల్ఫిన్‌స్టోన్ స్వదేశీ విద్యనందించే పాఠశాలలను సర్వేచేయించారు.

<u>ఆడమ్స్ నివేదిక</u>

- దీని ప్రకారం బెంగాలులో స్వదేశీ విద్యా సంస్థలు ఉండేవి.
- బెంగాలులో మక్తబ్‌లు, స్వదేశీ విద్యాసంస్థలు సమాంతరంగా నడిచేవి
- పాఠశాలల్లో ఉపాధ్యాయులకు ఇచ్చే గౌరవభృతి తక్కువగా ఉండేది.
- ఆగ్రాలో పర్షియన్ పాఠశాలల్లో ఉర్దూ, హిందీ, గణితం, చదవడం, రాయడం, నేర్పేవారని తెలుస్తున్నది.

ఈస్టిండియా కంపెనీ ఆధ్వర్యంలో

1715 లో మద్రాస్‌లో

1718 లో బొంబాయిలో

1731 లో కలకత్తాలో, ఆ తర్వాత తంజావూరు, కాన్పూర్, మొదలైన చోట్ల ఆంగ్లేయులైన సైనికులకోసం, ఆంగ్లోఇండియన్ ల పిల్లలకోసం పాఠశాలలు స్థాపించబడినాయి

- విద్యా వ్యాప్తికోసం ప్రభుత్వం మిషనరీ సంస్థలకు అవకాశం లభించింది.
- జర్మన్ మిషనరీ అయిన స్కావర్జ్ మద్రాస్ ప్రావిన్స్‌లో స్వదేశీ విద్యకోసం రెండు పాఠశాలలు ప్రారంభించారు.
- స్కావర్జ్ స్థానంలో వచ్చిన జాన్‌సులివాన్ ఈ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టారు.
- 1786 లో కాంప్‌బెల్ అనాథ స్త్రీలకోసం మద్రాసులో ఒక పాఠశాలను ప్రారంభించి మానిటోరియల్ పద్ధతిలో విద్యా బోధన జరిపించారు
- 1719 లో బీద యూరోపియన్ ప్రొటెస్టెంట్ పిల్లలకోసం బొంబాయిలో ఒక పాఠశాలను ప్రారంబించారు
- 1781 లో కలకత్తా మదరసా ప్రారంభించారు
- 1791 లో కాశీ సంస్కృత పాఠశాల, కలకత్తాలో ఫోర్ట్ విలియం కాలేజ్ లను ఈస్టిండియా కంపనీ స్థాపించింది.

<u>**1813 చార్టర్ చట్టం**</u>

- 1813 లో బ్రిటీష్ పార్లమెంటు ఆమోదించిన ఈ చట్టం బారతదేశంలో అసంఖ్యాక మిషనరీల ప్రవేశానికి, పాఠశాలల స్థాపనకు దారితీసింది.
- ఈ చట్టం ద్వారా బ్రిటీషు ప్రభుత్వం భారతీయ భాషల, సాహిత్య అభివృద్ధికి ఒక లక్ష రూపాయల గ్రాంట్ సమకూర్చింది.
- పాఠశాలల్లో విధిగా శాస్త్ర విజ్ఞానం బోధించాలని ఆదేశించింది.
- ఈ చట్టం భారతదేశంలో స్టేట్ ఎడ్యుకేషన్ సిస్టమ్ ఆవిర్భావానికి దారితీసింది.
- కాని ఈ చట్టం ప్రకారం కేటాయించిన నిధులను భారతీయ భాష, సంస్కృతి అభివృద్ధికి కాక ఆంగ్ల భాషాభివృద్ధికి వినియోగించడం జరిగింది.
- 1833 లో 1813 నాటి చార్టరు చట్టాన్ని సవరించారు.
- ఈ సవరణలను అనుసరించి మనదేశంలో మిషనరీలు స్వేచ్ఛగా వారి కార్యక్రమాలను నిర్వహించడానికి వీలుకలిగింది.

<u>**లార్డ్ మెకాలె నివేదిక**</u>

- 1834లో లండన్ నుంచి మనదేశానికి వచ్చిన లార్డ్ మెకాలే విద్యారంగంలో సంస్కరణలు చేపట్టారు.
- 1835 ఫిబ్రవరి 2 న మెకాలె బ్రిటిష్ కౌన్సిల్ కు భరతీయ విద్యా రంగంపై తన నివేదిక (మెకాలే నివేదిక) సమర్పించారు.
- దీని ప్రకారం బ్రిటిష్ ప్రభుత్వం అందించే నిధులను కేవలం ఆంగ్లభాష, విజ్ఞాన శాస్త్ర వ్యాప్తికి మాత్రమే వినియోగించాలి
- దేశీయ విద్యాసంస్థలను మూసివేసి ఆంగ్ల మాధ్యమాన్ని ప్రోత్సాహించాలి.
- ఈ నివేదిక ఫలితంగా ఆంగ్ల మాధ్యమ పాఠశాలలు ప్రారంభమైనాయి
- పాఠశాలల తనిఖీ కోసం ఒక ప్రభుత్వ వ్యవస్థకు అంకురార్పణ జరిగింది.

**1854 ఉడ్స్ డిస్పాచ్**

- ఈనాటి భారతీయ విద్యా విదానానికి పునాదులను నిర్మించింది ఉడ్స్ డిస్పాచ్ (ఉడ్స్ తాఖీదు)
- ఉడ్స్ నివేదిక లోని అనేక అంశాలకు ఆనాటి బ్రిటీషు ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వలేదు
- ఈ నివేదిక ఫలితంగా విద్యాశాఖ, విద్యా తనిఖీ విభాగాలు ఏర్పడినాయి.
- గ్రాంట్ ఇన్ ఎయిడ్ రూపంలో పాఠశాలలకు నిధులు అందించే వ్యవస్థ ప్రారంభం అయినది
- మూడు విశ్వవిద్యాలయాల స్థాపన జరిగినది

**1854-1882 మధ్య పరిణామాలు**

- మద్రాసు, బెంగాలు, బొంబాయిలలో ప్రాంతీయ ప్రాధమిక పాఠశాలలను ప్రారంభించాయి.
- ఆగ్రా ప్రాంతంలో 'హలక్‌బందీ' పాఠశాలలు స్థాపించబడినాయి.
- 1882 నాటికి మనదేశంలో 82,916 ప్రాధమిక పాఠశాలల్లో 21 లక్షల మంది విద్యార్థులు నమోదైనట్లు పి.ఎల్ రావత్ నివేదిక స్పష్టం చేస్తుంది.

**1982 భారతీయ విద్యా కమిషన్**

- ఈ కమిషన్‌ను హంటర్ అధ్యక్షతన లార్డ్ రిప్పన్ ఏర్పాటుచేశారు.
- దీని ముఖ్య ఉద్దేశం ఉడ్స్ డిస్పాచ్ అమలు తీరును సమీక్షించి నూతన విద్యా విధానాన్ని సిఫార్సు చేయడం.
- ఈ కమిషన్ ను అనుసరించి
  - స్వదేశీ విద్యా సంస్థలను ప్రోత్సాహించడం
  - ప్రజాబాహుళ్యానికి ఎలిమెంటరీ విద్యఅందించే ఏర్పాటుచేయడం
  - మాతృభాషలోనే విద్యా బోధన చేయడం
  - జిల్లా, మున్సిపల్ విద్యాబోర్డులను ఏర్పాటుచేయడం
  - విద్యాబోర్డులు ప్రాథమిక పాఠశాలలకు అవసరం అయిన నిధులు సమకూర్చే బాధ్యత తీసుకోవడం
  - సెకండరీ, ఉన్నత విద్యాసంస్థలను ఏర్పాటుచేయాలి
  - ప్రభుత్వ విద్యాసంస్థల నిర్వహణా బాధ్యతను మిషనరీలకు, ప్రైవేటు సంస్థలకు అప్పగించాలి

**ఆ తరువాత పరిణామాలు**

- లార్డ్ కర్జన్ ప్రాదమిక విద్యకు ప్రాధాన్యత ఇచ్చారు.
- 1905-1920 మధ్య కాలంలో ప్రారంభం అయిన స్వదేశీ ఉద్యమ ఫలితంగా కలకత్తా ఒక జాతీయ కళాశాల, ఒక సాంకేతిక కళాశాల ఏర్పాటయ్యాయి
- మార్లోమింటో సంస్కరణలు - 1909 ప్రభావంతో విద్యారంగంలో మతభావనల వ్యాప్తికి అంకురార్పణ జరిగింది.
- 1904 లో గోపాలకృష్ణగోఖలే ప్రవేశపెట్టిన ఒక బిల్లు ఫలితంగా ప్రాథమిక విద్య నిర్బందం చేయబడింది.
- 1913 లో అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం విద్యారంగంలో మౌలిక మార్పులు తీసుకురావడానికి పలు తీర్మానాలు చేసింది
- విశ్వవిద్యాలయాల వ్యాప్తిలో భాగంగా 185 కళాశాలలను ఏర్పాటుచేయాలని ప్రభుత్వం భావించింది.

**1921-1937 మధ్య పరిణామాలు**

- ఈ కాలంలో మాంట్‌ఫోర్డు సిఫార్సులతో విద్యాపరిపాలన వికేంద్రీకరింపబడింది.
- 1921 లో కేంద్రీయ విద్యా సలహాబోర్డు (CABE-Central Advisory Board of Education) స్థాపించబడింది.
- 1935 లో ఈ బోర్డు పునర్వ్యవస్థీకరింపబడింది.
- నిర్బంధ ప్రాథమిక విద్య పంజాబ్, బీహార్, ఒరిస్సా రాష్ట్రములలో కొంతమేరకు అమలుఅయ్యేది.
- 6 నుంచి 11 సం. వయోపరిమితిలోని బాలబాలికలు తప్పనిసరిగా పాఠశాలల్లో చేరాలని చట్టాలు చేయబడ్డాయి.

**1937-1947 మధ్య పరిణామాలు**

- ఈ కాలాన్ని భారతీయ విద్యా చరిత్రలో a decade of provincial Autonomy అని వ్యవహరిస్తారు
- ఈ కాలంలో విద్యా విదానంపై ప్రజాభీష్టానికి వ్యతిరేఖంగా పలు నిర్ణయాలు తీసుకోబడినవి.
- చెప్పుకోదగ్గ పరిణామం వార్ధాపద్దతి.
- వార్ధా పద్దతి ఆ తర్వాత కాలంలో బేసిక్ విద్యావిధానంగా, ప్రాతిపదిక విద్యగా రూపాంతరం చెందింది.

NAVA CHAITANYA STUDY MATERIAL

- 1945 ప్రాంతాలలో 'నయీతాలిమ్' పేరుతో కొన్ని ప్రాంతాలలో ఈ విద్యా విధానం అమలైనది.

**కమిటీలు-కమీషన్‌లు విద్యా విషయక సిఫార్సులు**

- స్వాతంత్ర్య అనంతరం తొలి విద్యామంత్రి మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్
- ఈయన మన విద్యా విధానాన్ని పూర్తిగా సంస్కరించి లౌకికత్వం పునాదులపై పునర్నిర్మించాలని స్వదేశీ విధానాలకు, భాషలకు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రతిపాదించారు.

**CABE కమిటి నివేదిక (1948-50)**

- CABE-Central Advisory Board of Education
- ఈ కమిటి లోని ముఖ్య అంశాలు
  - కనీస జూనియర్ బేసిక్ విద్య అందించాలి
  - రాబోయే పదేళ్ల కాలంలో ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్యను అందించాలి.
  - ఉపాధ్యాయులు విద్యార్థుల నిష్పత్తి 1 : 40 గా ఉండాలి.
  - గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో పాఠశాలలను అవసరం అయితే రెండు షిఫ్టులుగా ఉపయోగించాలి.

**బి.జి ఖేర్ కమిటి - 1951**

- ప్రాథమిక విద్యా నిర్వహణలో రాష్ట్ర ప్రభుత్వాలు, స్థానిక ప్రభుత్వాల మధ్య ఉండాల్సిన సంబంధాలపై సిఫార్సులు చేసింది
  - స్థానిక సంస్థలకు పాఠశాల నిర్వహణ బాధ్యత అప్పగించాలి.
  - పాఠశాలల తనిఖీకి తగిన ఏర్పాటు చేయాలి
  - రాష్ట్రప్రభుత్వాలు స్థానిక సంస్థలకు ఆర్థిక సహాయం చేయాలి
  - పాఠ్య పుస్తకాల తయారీలో అధికారులు, అనధికారుల సేవలను ఉపయోగించుకోవాలి.
  - జిల్లా విద్యాబోర్డులను ఏర్పాటుచేయాలి.

**సెకండరీ విద్యా కమిషన్ (1952-53)**

- దీనినే మొదలియార్ కమిషన్ అనికూడా అంటారు.
- ఈ కమిషన్ ముఖ్యంగా సెకండరీ విద్య అభివృద్ధికి ముఖ్య సిఫార్సులు చేసినప్పటికి అవి ప్రాదమిక విద్యాభివృద్ధికి కూడా కారణమైనాయి
- ఈ కమిషన్ అభిప్రాయంలో ప్రాథమిక విద్యను, విశ్వవిద్యాలయ విద్యను అనుసంధానించేదే సెకండరీ విద్య.
- విద్యా ప్రణాళికలో భాషలు, గణితం, సాంఘికశాస్త్రాలు, సామాన్య విజ్ఞానశాస్త్రాలు, కళలు, సంగీతం, చేతిపనులు, వ్యాయామ విద్య బోధనాంశాలు కావాలి.
- పుస్తక జ్ఞానం కంటే వృత్తి విద్యలలో విద్యర్థుల నైపుణ్యత పెంచాలని, బహుళార్థసాధక పాఠశాలలను ప్రారంభించాలని ఈ కమిటి సిఫార్సు చేసింది.

**కొఠారి కమిషన్ (1964-66)**

- విద్యాభివృద్ధికి సమగ్రమైన సూచనలు చేయడానికి డా.డి.ఎస్.కొఠారి అధ్యక్షతన భారతీయ విద్య కమిషన్‌ను జూలై 14, 1964 న కేంద్ర ప్రభుత్వం నియమించింది.
- ఈ కమిషన్ అక్టోబర్ 2, 1964 నుంచి పనిచేయడం ప్రారంభించి 21 నెలల్లో 900 మందితో ఇంటర్వ్యూలు నిర్వహించి 'విద్య-జాతీయ వికాసం/అభివృద్ధి' పేరుతో సమగ్రమైన నివేదికను జూన్ 29, 1966న అప్పటి కేంద్ర విద్యాశాఖామాత్యులు ఎం.సి.ఛాగ్లాకు సమర్పించింది.
- ఈ నివేదికలో మూడు విభాగాలు ఉన్నాయి.
  - మొదటి విభాగంలో ఆరు అధ్యాయాలలో విద్యా పునర్నిర్మాణ ప్రక్రియగా అన్ని దశలకు, అన్ని రంగాలకూ సంబంధించిన సాధారణ అంశాలను చర్చించారు.
  - రెండవ విభాగంలో ఏడో అధ్యాయం నుంచి పదిహేడు అధ్యాయాల్లో ప్రత్యేక సమస్యలైన ప్రాథమిక విద్య, సెకండరీ విద్య, బోధనా ప్రక్రియ, పాఠ్యపుస్తకాలు, ఉపాధ్యాయులు, భౌతిక సౌకర్యాలు, మూల్యాంకనం వంటి అంశాలను చేర్చారు.
  - మూడవ విభాగంలోని 18, 19 అధ్యాయాల్లో విద్యా ప్రణాళిక, పరిపాలన, నిర్వహణ మొదలయిన అంశాలను చర్చించారు.

- నివేదికలోని మొదటి వాక్యం 'భారతదేశ గమ్యం తరగతి గదుల్లో రూపుదిద్దుకుంటుంది.
- విద్య యొక్క లక్ష్యాలు ప్రజల ఆశయాలకు, మారుతున్న అవసరాలకు అనుగుణంగా ఉండాలి.

విద్యా దశలు

- వీలైతే ఒకటి నుంచి మూడు సం. పూర్వ ప్రాథమిక విద్యకు అవకాశం కల్పించాలి.
- పాఠశాల విద్య 10 సం. ఉండాలి.
- దీనిలో 7 లేదా 8 సంవత్సరాలు ప్రాథమిక విద్య ఉండాలి.
- ప్రాథమిక దశలో 4 నుంచి 5 సం. దిగువ ప్రాథమిక దశగా, 2 నుంచి 3 సం. ఎగువ ప్రాథమిక దశగా ఉండాలి.
- రెండూ లేదా మూడు సంవత్సరాలు లోయర్ సెకండరీ విద్య ఉండాలి.
- హయ్యర్ సెకండరీ విద్య 2 సం. ఉండాలి
- సంక్షిప్తంగా 10+2+3 నమూనాను కమిషన్ సూచించింది.
- స్తబ్ధతను అరికట్టాలనీ, మొదటి తరగతిలో ప్రవేశం పొందిన వారిలో 80% మంది పదోతరగతి వరకూ కొనసాగాలి అని కమిషన్ భావించింది.

పాఠశాల సౌకర్యాలు

- ప్రాథమిక పాఠశాల 1 మైలు లోపు ఏర్పాటుచేయాలి.
- హయ్యర్ ప్రైమరీ పాఠశాల 1 నుంచి 3 మైళ్లలోపు ఉండాలి
- పాఠ్యపుస్తకాలు, రాయడానికి అవసరం అయిన సామాగ్రిని ఉచితంగా ప్రాథమిక స్థాయి వరకూ అందించాలి.
- ప్రాథమిక స్థాయిలో ఎలాంటి ట్యూషన్ ఫీజులు విధించరాదు.

కరికులమ్

- దిగువ ప్రాథమిక స్థాయి వరకూ మాతృభాష లేదా ప్రాంతీయ భాష మాత్రమే బోధించాలి.
- హయ్యర్ ప్రాథమిక స్థాయిలో రెండు భాషలు బోధించవచ్చును.
- దిగువ ప్రాథమిక స్థాయి వరకూ ఒక భాష, గణితం, సైన్సు, సాంఘిక శాస్త్రం, సృజనాత్మక కృత్యాలు, పని, అనుభవం, ఆరోగ్య విద్య బోధించాలి
- హయ్యర్ ప్రాథమిక స్థాయిలో రెండు భాషలు, గణితం, సైన్సు, సాంఘిక శాస్త్రం, కళలు, పని అనుభవం, వ్యాయామ విద్య, నీతి విద్య, విలువలు వంటివి బోధించాలి.

ఉపాధ్యాయ విద్య

- ఎలిమెంటరీ స్థాయి వరకూ బోధించే ఉపాధ్యాయులకు రెండు సంవత్సరాల శిక్షణ అవసరం
- ఉపాధ్యాయ శిక్షణా సంస్థలు సంవత్సరానికి 230 పనిదినాలు పనిచేయాలి.
- ట్యూషన్ ఫీజులు వసూలు చేయకుండా ఉచిత ప్రవేశం కల్పించాలి
- ప్రతి ఉపాధ్యాయ శిక్షణా సంస్థకు ప్రత్యేకంగా ఒక టీచింగు పాఠశాల, హాస్టల్, లైబ్రరీ ఉండాలి.

**ఈశ్వరీభాయ్ పటేల్ కమిటి**

- భారత ప్రభుత్వం 1977 జూన్‌లో గుజరాత్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఈశ్వరీభాయ్ జె. పటేల్ అధ్యక్షుడిగా సెకండరీ స్థాయి విద్యా కోర్సులు, సిలబస్‌లు, పాఠ్య పుస్తకాలను సమీక్షించడానికి ఒక కమిటీ నియమించారు.
- ఈ కమిటి అందించిన ముఖ్య సిఫార్సులు

1.కరికులమ్ సిలబస్ నిర్మాణ ప్రక్రియలో రాష్ట్ర ప్రభుత్వాలకు స్థానిక సంస్థలకు విద్యా బోర్డులకు స్వేచ్ఛ ఉండాలి

2.ఈ కమిటీ సిఫారసులలో మానవీయశాస్త్రాలు, విజ్ఞాన శాస్త్రాలు, సాంఘికంగా ప్రయోజనం గల ఉత్పత్తి దాయక కృషి (SUPW: Socially Useful Productive Work)

3.దీనితో పాటు సామాజిక సేవా కార్యక్రమాలకు పాఠశాల కరికులమ్‌లో స్థానం కేటాయించాలి
ఒకటి నుంచి ఐదు తరగతుల వరకూ 20%, 6 నుంచి 10 తరగతి వరకూ వారానికి 6 గంటల సమయాన్ని SUPW కు కేటాయించాలి

4.ప్రాథమిక స్థాయిలో పిల్లలు పాఠశాలలోగడపాల్సిన సమయం రెండున్నర నుంచి 3గంటలు కంటే ఎక్కువ అవసరంలేదు

5.టైమ్ టేబుల్ ఏర్పాటు విద్యాపరంగా ఆరోగ్యవంతం అయిన విధానం కాదు

6.భాషకు తప్ప రెండవ తరగతి వరకూ పాఠ్యపుస్తకాల అవసరం లేదు

3 నుంచి 5 వరకూ భాష, గణితం, పరిసరాల విజ్ఞానానికి ఒక్కొక్క పుస్తకం అవసరం

7.ఇంటిపని 5 వ తరగతి వరకూ ఇవ్వవలసిన అవసరం లేదు

8.ప్రాథమిక దశలో ఖచ్చితమైన విద్యా సంవత్సరం అవసరం లేదు. స్థానిక అవసరాలకు అనుగుణంగా ఉండాలి.

- పాఠ్య పుస్తకాలు, బోధనోపకరణాల తయారిపై దృష్టి పెట్టాలని, బోధనా పద్ధతులు, బోధనా సామాగ్రి, ముద్రణ, రాష్ట్ర ప్రభుత్వాలు లేదా విద్యాబోర్డులు, ఇతర ఏజన్సీలు చేపట్టాలని పేర్కొన్నది.
- నియత అనియత విద్యా కార్యక్రమాలను ప్రారంభించాలి.
- బహువిధ ప్రవేశావకాశాల విదానాన్ని ఈ కమిటి సిఫారసు చేసింది.
- సృజనాత్మక ప్రక్రియలకు, ప్రయోగాలకు, పరిశోధనలు చేపట్టడానికి పాఠశాలలకు కావలసిన వసతులు కల్పించాలని ఈ కమిటి నొక్కిచెప్పింది.

**జాతీయ విద్యా విధానం-1986**

- జాతీయ విద్యా కమిషన్ (1964-66) సమర్పించిన సిఫారసుల ఆదారంగా 1968లో ఒక జాతీయ విద్యా విధానాన్ని రూపొందించడం జరిగింది.
- విద్యారంగంలో చేపట్టాల్సిన సంస్కరణలను 1978 అక్టోబర్ 18 న గుజరాత్ లోని విద్యా పీఠంలో జరిగిన స్నాతకోత్సవ సభలో ప్రస్తావించారు.
- 'పాఠశాలకు వెళ్లే వయస్సున్న పిల్లలు 21వ శతాబ్దంలో ఎదుర్కొంటున్న సవాళ్ళు భవిష్యత్ దృక్పథం' పేరుతో ఒక నివేదికను 1985 జనవరి 5న అప్పటి ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ తయారుచేశారు.
- వీటి ఆధారంగా 1986 లో జాతీయ విద్యా విధానాన్ని రూపొందించారు.
- జాతీయ విద్యా విధానం 1986 ఏప్రిల్ 20 న పార్లమెంటులో ఆమోదం పొందింది.

<u>సాధారణ అంశాలు</u>

- కుల, మత, ప్రాంత, లింగ భేదం లేకుండా పోల్చుకోదగిన ప్రమాణాలు కల విద్యను అందరికీ అందుబాటులోకి తీసుకురావడం
- విద్యాసౌకర్యాలు పొందే వ్యక్తులలో ఉన్న వ్యత్యాసాన్ని తొలగించి అందరికి విద్యా సౌకర్యములు అందించడం.
- విద్యా ప్రక్రియలో జీవితాంత విద్యను నిరంతరంగా కొనసాగించే అవకాశాన్ని కల్పించడం
- శిశు సంక్షేమ విద్యకు తగిన అవకాశాలు కల్పించడం

<u>ప్రత్యేక అంశాలు</u>

- ప్రాథమికవిద్యను సార్వజనీకరణం చేయడం
- విద్యా ప్రమాణాలను మెరుగుపరచడానికి తగిన చర్యలు తీసుకోవడం
- దేశమంతటా ఒకే సాధారణ విద్య చట్రం అమలుచేయాలి
- దీనివలన దేశంలో ఒకప్రాంతంలోవారు మరొక ప్రాంతానికి వెళ్ళినా తారతమ్యాలను అధిగమించి అభ్యసించే అవకాశం కలుగుతుంది., జాతీయతా భావం పెంపొందుతుంది.
- విద్యా ప్రక్రియలో 10+2+3 అనే పద్ధతికి ఒక స్వరూపం నిర్దేశించారు.

ఇందులో 10 సం. సెకండరీ విద్య, 2 సం. హయ్యర్ సెకండరీ విద్య, 3 సం. డిగ్రీ విద్య ఉండాలి.

10 సం. సెకండరీ విద్యలో 5 సం. ప్రాథమిక స్థాయి, 3 సం. ఉన్నత స్థాయి, 2 సం. సెకండరీ స్తాయిగా నిర్దేశించారు.

**ఆపరేషన్ బ్లాక్‌బోర్డ్ ప్రక్రియ**

- జాతీయ విద్యావిధానం పాఠశాలల అభివృద్ధికి ఆపరేషన్ బ్లాక్‌బోర్డ్ ప్రక్రియ అమలుచేయడానికి అవకాశం కల్పించింది.
- దీనిలో భాగంగా అన్ని కాలాలకూ సరిపడే విధంగా ఒక భవనం

బోధనా అభ్యసనా ప్రక్రియకు అవసరం అయ్యే ఒక కిట్‌ను పాఠశాలకు అందించడం

ఏకోపాధ్యాయ పాఠశాలలకు రెండో ఉపాధ్యాయుణ్ణి (ప్రత్యేకంగా స్త్రీ) నియమించడం.

ఇంకా నల్లబల్ల, కుర్చీ, టేబుల్, బడిగంట, ఆటవస్తువులు, సృజనాత్మక కృత్యాలకు సంబంధించిన

సామాగ్రి, మ్యూజికల్‌సామాగ్రి, లైబ్రరీ పుస్తకాలు, మ్యాపులు, చార్టులు, గుణింతాలు, మినీ టూల్‌కిట్స్

- ఉపాధ్యాయులకు నిరంతరం శిక్షణ ఇవ్వడానికి జిల్లాకేంద్రంలో విద్యాశిక్షణా సంస్థలను ఏర్పాటుచేయాలి.
- అనియత విద్యలో విప్లవాత్మక మార్పులు తీసుకురావాలి.
- బోధనకు బదులుగా అభ్యసనానికి ప్రాధాన్యత ఇస్తూ విద్యార్థికేంద్రీకృత విధానాన్ని అమలు చేయడం
- నిరంతర సమగ్రమూల్యాంకనానికి ప్రాధాన్యత ఇవ్వడం
- పాఠ్యేతర కార్యక్రమాలను ప్రోత్సాహించడం
- విద్యా ప్రక్రియలో సామర్థ్యాధార బోధన ప్రవేశపెట్టడం, కనీస అభ్యసన స్థాయిలను నిర్దేశించడం
- దేశవ్యాప్తంగా ప్రతీ జిల్లాలో నవోదయ పాఠశాలలు స్థాపించడం
- వృత్తి విద్యకు సెకండరీ స్థాయిలోతగిన ప్రోత్సాహం ఇవ్వడం
- ఇండియన్ ఎడ్యుకేషన్ సర్వీసెస్‌ను ప్రారంభించడం
- 8వ పంచవర్ష ప్రణాళికనుంచి జాతీయాదాయంలో 6% నిధులను విద్యకు కేటాయించడం

**<u>ఆచార్య రామమూర్తి కమిటి-1990</u>**

- జాతీయ విద్యా విధానం అమలును సమీక్షించడానికి 1990 లో ఆచార్య రామమూర్తి అధ్యక్షతన ఒక కమిటీని నియమించారు.
- ఈ కమిటి ప్రభుత్వంనకు సమర్పించిన నివేదిక towards Enlightened Human Society అన్న పేరుతో గుర్తింపు పొందింది.

<u>ముఖ్య అంశాలు</u>

- బాలల సంరక్షణకు పూర్వ పాఠశాల విద్య (ఇసిసిఇ) ను బలోపేతం చేయడం
- శిశు సంరక్షణకు, పూర్వ ప్రాథమిక విద్యకు అంగన్‌వాడీలను కొనసాగించడం
- వికేంద్రీకరింపబడిన భాగస్వామ్య ప్రణాళిక రచనకు పాఠశాల యాజమాన్యాలను ప్రోత్సాహించడం
- బాలికల విద్యలో ప్రాంతీయ అసమానతలను తొలగింపచేయడం
- వ్యాయామం క్రీడలలో బాలికల భాగస్వామ్యం పెంచడం
- స్త్రీల ఔన్నత్యాన్ని తెలిపే అంశాలు పాఠ్యాంశాలలో భాగం చేయడం
- సార్వత్రిక ప్రాథమిక విద్యా లక్ష్యాల సాధనకై వయోజన విద్య, పారా పాఠశాలలను స్థాపించాలి.
- శిక్షా కర్మి పేరుతో విద్యా సహాయకులను నియమించి పాఠశాలల లేని గ్రామీణ ప్రాంతాలలో విద్యను అందించడం

**<u>జనార్ధన రెడ్డి కమిటి-1991</u>**

- రామమూర్తి కమిటి సిఫారసులను సమీక్షించి ఆచరణ వ్యూహాలను సిఫార్సు చేయడానికి ఎన్ జనార్ధన రెడ్డి అధ్యక్షతన ఒక కమిటీని కేంద్రం నియమించింది.

ముఖ్య సిఫార్సులు

- వంటి కార్యక్రమాలకు కేంద్రం నిధులను సమకూర్చడం
- 8వ పంచవర్షప్రణాళికలో పూర్వ ప్రాథమిక విద్యను శిశు సంరక్షణను పటిష్టం చేయడం
- అంగన్ వాడీ కేంద్రాలలోనియమితులయ్యే వారికి ఉన్ముకీకరణ నైపుణ్యాలను పెంపొందించడం
- అనియత, వయోజన అక్షరాస్యతా వ్యాప్తికి ప్రాముఖ్యత
- సమాజ భాగస్వామ్యం, స్కూల్ మాపింగ్, సూక్ష్మ ప్రణాళిక రచనలను ప్రోత్సాహించడం
- నల్లబల్ల పథకాన్ని 8వ పంచవర్షప్రణాళికలో కూడా కొనసాగించడం
- పాఠశాల సముదాయాలని ఏర్పాటుచేసి సార్వత్రిక విద్యా లక్ష్యముల సాధనకు కృషి
- ఒక కి.మీ పరిధిలో ప్రాథమిక పాఠశాల, నడిచివెళ్లే దూరంలో బడి మానివేసిన వారికోసం అనియత విద్యాకేంద్రం ఏర్పాటు
- ప్రతి రెండు ప్రాథమిక పాఠశాలలకు ఒక ఉన్నత ప్రాథమిక పాఠశాల ఏర్పాటు
- 1 నుంచి 5 తరగతులలో బడి మానివేసే వారి శాతాన్ని 20% కు తగ్గించాలి.
- మొత్తం ఎలిమెంటరీ పాఠశాలలో బడిమానివేసే వారి శాతాన్ని 40% కు తగ్గించాలి
- పాఠశాల అభివృద్ధికి స్థానిక కమిటీలను ఏర్పాటుచేయాలి.

ఆచార్య రామమూర్తి కమిటి, జనార్ధనరెడి కమిటీ ప్రతిపాదనలలో కొన్నింటిని కార్యాచరణ ప్రణాళిక 1992 లో చేర్చారు.

**1986 జాతీయ విద్యా విధానం - ఆచరణ కార్యక్రమం (POA) 1992**

- 1986 జాతీయ విద్యా విధానం అమలు చేయడానికి 1992 లో ఒక ఆచరణ కార్యక్రమాన్ని (ప్లాన్ ఆఫ్ యాక్షన్) ను రూపొందించి పార్లమెంటులో ఆమోదం పొందింది.
- దీన్ని కేంద్రీయ విద్యా సలహా మండలి ఆధ్వర్యంలో ఏర్పడిన కమిటీ రూపొందించింది

ముఖ్యాంశాలు

- 72వ రాజ్యాంగ సవరణ ప్రతిపాదించి, తద్వారా పంచాయితీ రాజ్ సంస్థల ద్వారా విద్యా నిర్వహణను వికేంద్రీకరించుట
- కేంద్ర విద్యా సలహా మండలి CABE తరహాలో రాష్ట్ర విద్యా సలహా మండలి SABE ని ఏర్పాటుచేయాలి.
- జిల్లా స్థాయిలో విద్యా బోర్డును నియమించి, దానికి విద్యాధికారిని నియమించడం, అన్ని రకాల విద్యా కార్యక్రమాల అమలు భాధ్యతలను వారికి అప్పగించడం
- గ్రామ విద్యా కమిటీలను ఏర్పాటుచేయడం
- స్వచ్ఛంద సంస్థలను గుర్తించి, కింది స్థాయి నుంచి పాలసీ అమలుకు భాగస్వామ్యులను చేయడం

**యశ్‌పాల్ కమిటీ-1993**

- ఆచార్య యశ్‌పాల్ 'భార రహిత అభ్యసనం' పేరుతో ఒక నివేదికను రూపొందించింది.
- ఈ నివేదికలో విద్యాప్రణాళికా భారత్వాన్ని సమగ్రంగా చర్చించి కేంద్రానికి ఆ భారత్వాన్ని తగ్గించాలని సిఫార్సు చేసింది.

ముఖ్యాంశాలు

- జాతీయ స్థాయి మౌలిక విద్యా ప్రణాలిక ఆవశ్యకతను దృష్టిలో ఉంచుకోవాలి.
- విద్యార్థులకు వైయుక్తికంగా, సామూహికంగా అభ్యసించడానికి అవసరం అయ్యే ఆనందకరమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించాలి.
- ప్రాధమిక స్థాయి తరగతుల పుస్తకాలను స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ఉపాధ్యాయులే రూపొందించుకోవాలి.
- ప్రాధమిక దశలో ఎలాంటి ఇంటిపని ఇవ్వరాదు.
- ఉపాధ్యాయులు విద్యార్థుల నిష్పత్తి 1:30 గా నిర్ధారించాలి
- ఉపాధ్యాయ విద్యా విధానంలో దూర విద్యా విధానం ఉండకూడదు. కేవలం వృత్యంతర శిక్షణ కు మాత్రమే దీన్ని ఉపయోగించవచ్చు
- నిరంతర సమగ్ర మూల్యాంకనాన్ని అమలు చేయాలి.
- ప్రాధమిక దశలో కనిష్ట అభ్యసన స్థాయిలు లేదా ప్రమాణాలు నిర్ణయించాలి. వాటిని క్రమంగా ఉన్నత ప్రాధమిక, సెకండరీ తరగతులకు విస్తరించాలి.
- పాఠశాల స్థాయిలో ప్రయోగ నైపుణ్యాలను పెంపొందించాలి.
- పాఠశాలలు కనీసం సంవత్సరంలో 210 రోజులు పనిచేయాలి